ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 13, జులై 2026 16 పేజీలు





# 54 ఏళ్ల చారిత్రక ఉత్తర ద్వారం తొలగింపు

2వ పేజీలో...

**భద్రాచలం, జూలై 12 (ప్రభాతవార్త) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనుల్లో భాగంగా 54 ఏళ్ల చరిత్ర కలిగిన ఉత్తర ద్వారాన్ని ఆదివారం అధికారులు తొలగించారు. వైకుంఠ ద్వార దర్శనానికి ప్రతీకగా నిలిచిన ఈ చారిత్రక ద్వారం స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఉత్తర ద్వారాన్ని నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా ఉత్తర భాగంలో రెండు ప్రాకారాల నిర్మాణం చేపడుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే భూసార పరీక్షలు పూర్తి చేయగా, ప్రస్తుతం ఉన్న ఉత్తర ద్వారం పూర్తిగా తొలగించారు. అలాగే 2010లో భక్తుల రద్దీ నియంత్రణ కోసం రూ.15 లక్షలతో నిర్మించిన ఇనుప బ్రిడ్జిని కూడా తొలగించారు.

ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం భద్రాచలానికి తరలివస్తుంటారు. ఈ ఏడాది డిసెంబర్ 10 నుంచి 30 వరకు నిర్వహించనున్న అధ్యయనోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనం నాటికి కొత్త ఉత్తర ద్వారం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పనులను

ఆలయ విస్తరణలో కీలక ఘట్టం

చరిత్రకు వీడ్కోలు

నవ్య వైకుంఠ ద్వారానికి స్వాగతం ఆలయ విస్తరణలో కీలక ఘటంకు నాంది

భక్తుల సౌకర్యమే లక్ష్యం...

నూతన ఉత్తర ద్వారానికి శ్రీకారం

# రైతుల కోసం మా రక్తం చిందించటానికైనా సిద్ధం

**సాగునీళ్లు ఇవ్వటానికి ముఖ్యమంత్రికి మా రక్తం అడ్డమైతే ఇవ్వటానికి రెడీ**

**రాష్ట్రంలో పరిపాలన 'చెత్త సినిమా'లా ఉంది**

**రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో రేవంత్‌రెడ్డి**

**ప్రభుత్వం పై మాజీ మంత్రి పువ్వాడ ధ్వజం..**

**కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందనే కుయుక్తులు**

అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 12

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పరిపాలన ఒక చెత్త సినిమాను తలపిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వాపురంలోని నూతన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కారుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ లో రైతుల సమస్యలకు పరిష్కారం ఏంటని అడిగితే 16లో...



2వ పేజీలో...

# రాజ్యాంగ విలువలను కాపాడాలి

**అంబేద్కర్ విగ్రహా విష్కరణలో మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

చుంచుపల్లి, జూలై 12 ప్రభాతవార్త

డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం కల్పించిందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నందా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో భారతరత్న డాక్టర్



2వ పేజీలో...

# రామయ్య సేవలో మంత్రి వివేక్

**ఎస్సీ వర్గీకరణ మహా ర్యాలీతో పాటు పార్టీ నాయకులతో కీలక సమావేశం**

భద్రాచలం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం భద్రాచలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.









## రామయ్య సేవలో మంత్రి వివేక్

మొదటి పేజీ తరువాయి..

ఆలయ కార్యనిర్వహణాధికారి దామోదర్ ఆధ్వర్యంలో అర్చకులు మంత్రి వివేక్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికి వేదాశీర్వచనం అంద జేయగా, అనంతరం తీర్థప్రసాదాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కేటాయించిన సుమారు రూ.500 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో అత్యంత ప్రాచీన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పుష్కరాలు, పర్వదినాల్లో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ అమలు, రోస్టర్ విధానం రద్దు డిమాండ్లతో నిర్వహించిన మహా ర్యాలీ, బహిరంగ సభలో మంత్రి పాల్గొని ప్రసంగిం చారు. సామాజిక న్యాయం సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక వెంకటస్వామిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, బుడగం శ్రీనివాస్, చింతిరాల రవికుమార్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 54 ఏళ్ల చారిత్రక ఉత్తర ద్వారం తొలగింపు

మొదటి పేజీ తరువాయి..

వేగవంతం చేశారు. 1972లో అప్పటి దేవస్థానం చైర్మన్ అల్లూరి మూర్తిరాజు ఆధ్వర్యంలో ఉత్తర ద్వారం నిర్మించబడింది. కేవలం 45 రోజుల్లో నిర్మాణం పూర్తిచేసి అదే ఏడాది నుంచి వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రారంభమైంది. అనంతరం 2010లో అప్పటి ఈవో ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉత్తర ద్వారాన్ని వెనక్కి జరిపి మరింత వెడల్పుగా అభివృద్ధి చేశారు. తాజా విస్తరణ పనులతో పాత ఉత్తర ద్వారం చరిత్రలో కలిసిపోగా, దాని స్థానంలో ఆధ్యాత్మిక వైభవానికి, ఆధునిక నిర్మాణ శైలికి ప్రతీకగా నిలిచే నూతన వైకుంఠ ద్వారం నిర్మాణం చేపడుతున్నారు. భక్తుల సౌకర్యం, రద్దీ నియంత్రణ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ నిర్మాణం భద్రాచలం ఆలయ అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలవనుంది.

## రాజ్యాంగ విలువలను కాపాడాలి

మొదటి పేజీ తరువాయి..



బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆదివారం ఆయన ఘనంగా ఆవిష్కరించారు. వేలాది మంది ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి మాట్లాడుతూ... మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు ప్రజలు, దాతలు, యువత సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకుడు అంతోటి పాల్, జిల్లా టీం కన్వీనర్ దాసరి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, యువజన, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన పోలీసు సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగుల సామాజిక భద్రత రాష్ట్రానిదే

-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

-సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:






ఉద్యోగుల సామాజిక భద్రత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఉద్యోగులు ప్రభుత్వం ఒక భాగమేనని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు. ఆదివారం సీపీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థితప్రజ్ఞ చేపట్టిన జన జాగరణ యాత్ర మహబూబాబాద్‌కు చేరుకోగా జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ నుండి నెహ్రూసెంటర్ మీదుగా కోర్టు సెంటర్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కలిసి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సిపిఎస్‌ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు, ఈహెచ్‌ఎస్ వంటి కనీస సౌకర్యాలు వర్తించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 23న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్వల్, శ్రీకాంత్, నాగమునిి, లక్ష్మీకాంత్, నాగరాజు, ఆవునూరి రవి, మొబిన్ అహ్మద్, రవిచంద్ర, శ్రీకాంత్‌నాయక్, మల్లికార్జున్, చంద్రకాంత్, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, వడ్డెబోయిన శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, శ్రీధర్, మల్లారెడ్డి, రమేష్, సైదులిరెడ్డి, వీరారెడ్డి, ఓంకార్, ప్రవీణ్‌కుమార్, వెంకటరెడ్డి, నాగయ్య, నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాగార్డెన్ వెల్ఫేర్ సొసైటి నూతన కమిటీ ప్రమాణస్వీకారం

మహబూబాబాద్ టౌన్, జూలై 12, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైమాగార్డెన్ వెల్ఫేర్ సొసైటి నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొని మాట్లాడుతూ హైమాగార్డెన్‌లో సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందుకు పోవాలన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మిషన్‌భగీరథ నీటిని అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో హైమాగార్డెన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నా వార్డులోని హైమాగార్డెన్ అభివృద్ధికి నా పూర్తిసహకారం ఉంటుందన్నారు. రోడ్ల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అనంతరం సొసైటి ఎలక్షన్ కమిటీ సభ్యులు పల్లా జనార్దన్, వెంకటేశ్వర్లు నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. కమిటీ అధ్యక్షులుగా ముదిగొండ విశ్వనాథం, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాష్‌లోయ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకాయలపాటి లెనిన్‌బాబు, కోశాధికారులుగా బాలగోని శ్రీధర్, బానోత్ విజయ్, జంగిలి రాఘవేంద్రరావు, పి.రవీందర్, గట్టు శ్రీనివాస్, శంకర్, వేణుగోపాల్‌లోయ, యాకయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవ అధ్యక్షులు డాక్టర్ మాధవరావు, మాజీ అధ్యక్ష,కార్యదర్శులు చల్లగుండ్ల రాజేష్, అశోక్, ఆళ్ల వెంకటేశ్వర్లు, మధు, వెంకటేశ్వర్లు, వెంకట్రాములు, రమణ, డాక్టర్ సతీష్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 2023 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి

**తెలంగాణ రాష్ట్ర యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్**

ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 12.




2023 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని తెలంగాణ రాష్ట్ర యుపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు షేక్. రంజాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హామీ ఇచ్చిన విధంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో 57 ని అమలు చేస్తూ 2023 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు కాలేదని విమర్శించారు. ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని, పెండింగ్ బిల్లు లేకుండా చెల్లిస్తామని, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేస్తామని, ఉద్యోగులకు సమగ్ర ఆరోగ్య కార్డులు ద్వారా వైద్యం అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కరించకుంటే ఉద్యమించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, కోశాధికారి వల్లం కొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్, పినపాక సురేష్, ధర్మసోత్ నాగేశ్వరరావు, గుగులోతు రామకృష్ణ, షేక్ ఉద్దండు షరీఫ్, పెంట్యాల ప్రశాంతి, నారపోగు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వాహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం ఇవ్వండి

### గ్రామ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్

కారేపల్లి జూన్ 12 ప్రభాత వార్త

ఉపాధ్యాయులు సిబ్బంది విధుల నిర్వహణ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అంది ఇవ్వాలని దుబ్బ తండా గ్రామ సర్పంచ్ అంగోత్ మాత్రు నాయక్ అన్నారు. మండల పరిధిలోని మేకల తండా గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థులకు అందుతున్న విద్య, భోజనం, వసతి ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, భోజన



నాణ్యత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూవిద్యార్థుల సంక్షేమం నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో విద్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందిస్తున్న సహకారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థుల భవిష్యత్తే మన దేశ భవిష్యత్తు- వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని భరోసాని ఇచ్చాడు,ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పంచాయతీ అభివృద్ధి

### రహదారి నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### సర్పంచ్ బానోతు హీరాలాల్

కారేపల్లి జులై 12 ప్రభాతవార్త

పంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరాలాల్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ఎన్ ఆర్ జి ఎస్ కింద మంజూరైన నాలుగు రహదారి నిర్మాణ పనులు ఆదివారం గ్రామ సర్పంచ్ హీరాలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డుల వారీగా సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ సకాలంలో రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజు తొలగిస్తున్నామన్నారు. వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అందరూ సహకరించాల్సిందిగా కోరారు. సర్వ్క సంబంధించి పంచాయతీలో ప్రతి ఒక్క ఓటరు పొందుపరిచిన వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో పూర్తిచేసి బిఎల్ఓ కి అందజేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే పంచాయతీ కార్యదర్శి కి తెలపాలని సూచించారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సహకారం తో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు, గ్రామం లోని అన్ని వీధులను సీసీ రోడ్లుగా మారుస్తామని చెప్పారు, ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు అంకి, దేవి, నాగేశ్వరావు, కిషన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, నాయకులు హనుమా, క్రిష్ణ, బాబు, గ్రామ పంచాయతి సిబ్బంది రాందాస్ పాల్గొన్నారు.



# ఇక నుంచి ఉపాధి హామీ పథకం పేరు..వీ.బీ.జీ.రాంజీ

### కూలీలకు 125 రోజులు పని దినాలు.

### 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి.

### ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ టు వీ.బీ.జీ.రాంజీ

ఏన్కూరు,జూలై 12, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన..మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎం ప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ (ఎంజీ ఎన్ ఆర్ ఈజీఎస్)పథకం పేరు మారింది.జూలై ఒకటవ తేదీ నుంచి..వికసి త్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్(గ్రామీణ) పథకం..2025గా (వీ.బీ.జీ.రాంజీ)గా పేరు మా రనుంది.వికసిత్ భారత్..గ్రామీణ ఉపాధి..జీవనో పాధి హామీ మిషన్(గ్రామీణ)..2025 ద్వారా పాత ఎం.జీ.ఎన్. ఆర్.ఈ.జీ.ఎస్.చట్టాన్ని భర్తీ చేస్తూ..గ్రామీణ ఉపాధిని వికసిత్ భారత్..2047 దీర్ఘకాల లక్ష్యానికి అను గుణముగారూపొందించారు.ఈ కొత్త చట్టం గ్రామీణ ఉపాధి వ్యవస్థలో బాధ్యత..మౌలిక వసతుల అభివృద్ధి..ఆదాయ భద్రత కు మరింత బలపరుస్తుంది.వికసిత్ భారత్..2025 ద్వారా ఎం.జీ.ఎన్.ఆర్.స్థానములో కొత్త చట్టపరమైన వ్యవస్థ అమల్లోకి వచ్చింది.గ్రామీణ కుటుంబాలకు కల్పించే ఉపాధి హామీని..100 రోజుల నుంచి..125 రోజులకు పెంచారు. వేతన ఉపాధిని స్థిరమైన గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో అనుసంధానం చేశారు.వికసిత్ భారత్ గ్రామ పం చాయతీ ప్లాన్ ద్వారా..స్థానిక స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసి..వాటిని జాతీయస్థాయి అభివృద్ధి వ్యవస్థతో అను సంధానం చేస్తారు.కేంద్ర ప్రయోజిత పద్ధతిగా నిధులు పంపిణీ చేయడం ద్వారా పారదర్శకత..బాధ్యత మరియుకేంద్ర..రాష్ట్ర భాగస్వామ్యం మెరుగుపడుతుంది.దాదాపు రెండు దశాబ్దాలుగా గ్రామీణ ఉపాధి భారత దేశ సామాజి క భద్రత వ్యవస్థలో ఒక ముఖ్య భాగంగా ఉంది.2005లో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ చట్టం గ్రామీణ ప్రజలకు వేతన ఉపాధి కల్పించడం..గ్రామీణ ఆదాయాన్ని స్థిరపరచడం..మరియు ప్రాథ మిక మౌలిక వసతుల అభివృద్ధికి సహాయ పడింది.కానీ కాలక్రమేనా గ్రామీణ భారతదేశంలో ఆర్థిక స్థితి..రవాణా..డిజిటల్..సదుపాయాలు మరియు జీవనోపాధి మార్గాలు విస్తరించడంతో ఉపాధి అవసరాలు కూడా మారాయి.ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి దీనికి ఆమోదం ఇచ్చారు.దీని ద్వారా గ్రామీణ ఉపాధి విధానంలో ఒక పెద్ద మార్పుతీసుకువచ్చారు.ఈ కొత్త చట్టం ఎంజీ ఎన్ ఆర్ ఈజీ ఎస్ కు సమగ్ర ప్రత్యామ్నాయంగా రూపుదిద్దుకుని..గ్రామీణ ఉపాధిని వికసిత్ భారత్..2047 లక్ష్యంతో అనుసంధానం చేస్తుంది.ఈ చట్టం ప్రకారం ప్రతి ఆర్థిక సంవ త్సరంలో గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల వేతన ఉపాధి హామీ ఉంటుంది.కుటుంబంలోని పెద్ద సభ్యులు స్వచ్ఛందంగా అప్ర శిక్షి త శారీరక పనులు చేయడానికి ముందుకు వస్తే వారికి ఈ ఉపాధి కల్పించబడుతుంది.ఇది పూ ర్వపు 100 రోజుల ఉపాధి హామీ కంటే ఎక్కువగా ఉండి గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రతను పెంచుతుంది.అలాగే వ్యవసా య సీజన్ సమయంలో (విత్తనాలు వేసే మరియు పంట కోత సమయంలో) రైతులకు కార్మికుల కొరత రాకుండా ఉండేందుకు మొత్తం సంవత్సరంలో 60 రోజులు "పని లేకుండా ఉండే కాలం" కూడా ఉంచారు.మిగిలిన 305 రోజు లలో కార్మికులకు 125 రోజులు ఉపాధి కల్పిస్తారు.పనిచేసిన కార్మికులకు వేతనాలు ప్రతి వారము లేదా..గరిష్ఠంగా రెండు వారాల లోపే చెల్లించాలి.ఉపాధి మరియు మౌలిక వసతుల అభివృద్ధి ..నాలుగు ప్రధాన రంగాలుగా ఉన్నా యి.గ్రామీణ ఉపాధి ద్వారా సృష్టించే పనులు నాలుగు ముఖ్య రంగాలపై దృష్టిపెడతాయి.నీటి భద్రత..(నీటి సం బంధిత పనులు)..ప్రధాన గ్రామీణ మౌలిక వసతులు..జీవనోపాధి సంబంధిత మౌలిక వసతులు అతి వృష్టి..వా తావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే ప్రత్యేక పనులు..ఈ పనులు ద్వారా ఏర్పడే అన్ని ఆస్తులను జాతీయ వ్య వస్థలో నమోదు చేస్తారు.

**అంత ఆన్ లైన్ లోనే పనులు గుర్తింపు :**

ఉపాధి కూలీలకు పని కల్పించాలంటే ముందుగా ఆ పని స్థలంలో ఫీల్డ్ అసిస్టెంట్..టెక్నికల్ అసిస్టెంట్లు ఉక్త ధార యాప్ లో అప్లోడ్ చేయాలి.భువన్ శాటిలైట్ ద్వారా టిఏ..ఈసీ..ఏపీఓ..ఎంపీడీవో..కలెక్టర్ లాగిన్ వరకు వెళ్తుంది.వర్క్ మంజూరు అయిన తర్వాత తిరిగి సైట్ లొకేషన్ గుర్తింపు చేసి భువన్ యాప్ నుంచి ఈసీ లాగిన్ లోకి రా గా డిమాండ్ నోటీస్ తర్వాత వర్క్ స్టార్ట్ చేయాలి.వర్క్ పూర్తయిన తరువాత తిరిగి యాప్ లో అప్లోడ్ చేయాలి.

**సంద్ర ప్రభుత్వం 60 శాతం..రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం :**

పనులు ముందుకు సాగేనా..వీ.బీ.జీ.రాంజీ పథకంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి.ఇప్పటివరకు ఉపాధి పథకంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం..10 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లు..డ్రైనేజీలు..చెరువులు..కుంటల నిర్మాణాలు..పలు కా ర్యాలయాలు..ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేవారు.కానీ ఈసారి కొత్త పథకంలో 60 శాతం కేం ద్ర ప్రభుత్వం..40 శాతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలనే నిబంధన వచ్చింది.ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటా యించేనా? పనులు ముందుకు సాగేనా? అని అనుమానాలు కొనసాగుతున్నాయి.కాగా గత పథకంలో 26 పను లు ఉండగా..ఈ నూతన పథకంలో 318 పనులు కేటాయించారు. వంద రోజులను నూట ఇరవై ఐదు రోజులుగా పెంచారు.సంవత్సరములో రెండు నెలలు( 60 రోజులు) పని పెట్టవద్దు.ప్రతి పనిని యుక్తధార్ పోర్టల్ లో గుర్తించి న పనులను టెక్నికల్ అసిస్టెంట్లు నమోదు చేయాలి.ఎస్టిమేషన్లను ఎంపీడీవో లాగిన్ చేసి..కలెక్టర్ లాగిన్ కి పంపి స్తారు.దీంతో పనులు మంజూరు అవుతాయి.



# సిఐటియు ఆధ్వర్యంలో కామేపల్లి గిరిజన బాలికల పాఠశాలలో సమస్యలపై సర్వే

కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:

సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం, రై తు సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం కామేపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాల లో సర్వే నిర్వహించారు.ఈ సర్వే సంద ర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ మా ట్లాడుతూ పాఠశాలలో 13 మంది ఉపా ధ్యాయులు ఉండగా అందులో 8 మంది కాంట్రాక్ట్,ముగ్గురు రెగ్యులర్ ఉపాధ్యాయు లు ఉన్నారని తెలిపారు.కంప్యూటర్ ఉం డంగా కంప్యూటర్ టీచర్ లేక కంప్యూట ర్లు ఖాళీగా నిరు ఉపయోగంగా ఉన్నాయ ని ప్రధానంగా డ్రైనేజీ నుండి దుర్గంధాన్ని వెదజల్లుతుందన్నారు.క్లాసు రూము లేక భోజనశాల లోనే క్లాసులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పాఠశాల ప్రా రంభమై రెండు నెలలు కావస్తున్న బాలిక లకు యూనిఫామ్ ఇప్పటివరకు ఇవ్వలే దని,దుప్పట్లు కూడా ఇవ్వలేదని అన్నారు.గ్రౌండ్లో పెద్ద డూమ్ లైట్ ఏర్పాటు చేస్తే విద్యార్థినిలు ఆడుకోవటానికి కానీ రాత్రి వేళలో వెలుగునివ్వటంలో ఉపయోగ ఉం టుందని అన్నారు.ఆయా సమస్యలను త క్షణమే పరిష్కరించాలని కోరారు.లేని ఎడ ల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, నాయకులు గుగులోత్ మంగీలాల్,కనిక రపు వీరస్వామి,శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ స్వామిని సన్మానించి న గుండాల కృష్ణ

ఖమ్మం విద్యా విభాగం జులై 12, ప్రభాతవార్త:



రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగి నేని నరసింహ స్వామి 90వ జన్మ దినం సందర్భంగా ఎస్.బి. ఐ.టి.,ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి ఉద్యోగంలో ఉండగా ప్రభుత్వ ఉద్యోగిగా అనేక సేవలు చేశారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఆయన భావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమం లో ఆయన కుమారులు కళ్యాణ చక్రవర్తి,పవన్ కుమార్,రామకృష్ణ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే మడమ తిప్పని కూనంనేని

**- పాల్వంచలో వేగంగా సాగుతున్న రోడ్డు, డ్రైన్ పనులు**

**- పాల్వంచ అభివృద్ధిపై కూనంనేని మార్క్**

పాల్వంచ, జూలై 12 ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ ప్రజల దశాబ్దాల కష్టాలను, ఇబ్బందులను స్వయంగా గుర్తించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే పాల్వంచ పోలీస్ పెట్రోల్ బంక్ నుండి మణికంఠ బుక్ షాప్(బిసిఎం రోడ్ నుండి పాల్వంచ డివిజన్ మున్సిపల్ కార్యాలయం) వరకు సుమారు 300 మీటర్ల మేర అధ్వాన్నంగా మారిన రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనుల కోసం రూ. 38 లక్షల భారీ డీఎంఎఫ్టీ నిధులను ఆయన ప్రత్యేకంగా మంజూరు చేయించారు. నిధుల మంజూరు ప్రక్రియ నుండి పనుల రూపకల్పన వరకు ప్రతి దశలోనూ ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షి ంచి, ప్రజల ఇబ్బందులను తొలగించడమే ఏకైక లక్ష ్యంగా ముందడుగు వేశారు. సాంకేతిక కారణాల వల్ల పనులు ప్రారంభంలో స్వల్ప జాప్యం జరిగినప్పటికీ, అధికారులతో నిరంతరం సమీక్షలు జరిపి పనులను పట్టాలెక్కించింది,



ఇప్పుడు వాటిని ముమ్మరంగా సాగించేలా చేసింది కేవలం ఎమ్మెల్యే కూనంనేని చిత్తశుద్ధి మాత్రమే. స్థానిక ప్రజలకు అత్యుత్తమ సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతోనే ఈ ప్రాజెక్టును ఆయనే స్వయంగా మంజూరు చేయించారు, ఆయనే దగ్గరుండి పనులను వేగవంతం చేయిస్తున్నారు మరియు అతి త్వరలోనే పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే బాధ్యతను కూడా ఆయనే భుజానకెత్తుకున్నారు. ఈ అభివృద్ధి పనుల వెనుక కేవలం ఎమ్మెల్యే నిరంతర శ్రమ, నిబద్ధత మాత్రమే ఉన్నాయనేది అక్షర సత్యం. అభివృద్ధి అనేది ఒకరి ఒత్తిడి వల్లనో, అనాలోచిత మాటల వల్లనో జరిగేది కాదు; దానికి పక్కా ప్రణాళిక, నిధుల సాధన, ప్రజా సంక్షేమంపై నిజమైన తపన ఉండాలి, ఆ లక్షణాలు కూనంనేనిలో పుష్కలంగా ఉన్నాయి. కొంతమంది కేవలం మాటలకే పరిమితమై, జరుగుతున్న పనుల క్రెడిట్ కోసం తాపత్రయపడటం హాస్యాస్పదంగా మారింది. నిజమైన నాయకుడు ప్రజల పక్షాన నిలబడి పని చేసి చూపిస్తాడు తప్ప, అనవసర ప్రచారాలకు తావు ఇవ్వడనే విషయాన్ని ఇక్కడ జరుగుతున్న పనుల వేగమే నిరూపిస్తోంది. పనులను వేగవంతంగా పూర్తి చేసి, పాల్వంచ ప్రజల కష్టాలను శాశ్వతంగా తీర్చడమే ధ్యేయంగా ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో పనులు శరవేగంగా సాగుతుండటం పట్ల స్థానిక ప్రజలు పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంకల్పం కూనంనేనిది, సాధన కూనంనేనిది.. కాబట్టి ఈ విజయం కూడా నిస్సందేహంగా కూనంనేనిదేనని పాల్వంచ నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.




## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 12 ప్రభాతవార్త:




సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఓటరు నమోదును వేగవంతం చేయాలి: ఆళ్ల మురళి

లక్షీ ్మదేవిపల్లి, జూలై 12 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "సర్" కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్షీ ్మదేవిపల్లి మండలంలో గ్రామ గ్రామాన ఓటరు నమోదు చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం నియోజకవర్గం "సర్" కార్యక్రమ ఇన్‌చార్జి ఆళ్ల మురళి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడంతో పాటు అర్హులైన వారందరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్ఏలు ప్రజలతో మమేకమై ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద హనుమంతు, జానీ



పాషా, ప్రధాన కార్యదర్శి ములిపిరి పెద్దబాబు, కోశాధికారి కోడుమూరు శ్రీనివాస్, అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరగట్టు ప్రసాద్, పూనెం శ్రీనివాస్, ఐఎన్టీయూసీ నాయకుడు రజాక్, కార్పొరేటర్ కేకే శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌తో పాటు పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ కాలుష్య సమస్యలపై వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ భవిత కిరణ్

పాల్వంచ టౌన్, జూలై 12, ప్రభాతవార్త:



కేటీపీఎస్ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న కాలుష్యంతో రెండో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భశాస్త్ర శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భవిత కిరణ్ మాట్లాడుతూ, కేటీపీఎస్ నుంచి వెలువడుతున్న దుమ్ము, బూడిద, ఇతర కాలుష్య ప్రభావాల వల్ల రెండో డివిజన్ కాలనీ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమస్యను సానుకూలంగా పరిశీలించి, కేటీపీఎస్ యాజమాన్యంతో చర్చించి ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. రెండో డివిజన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, కాలుష్య నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సర్ హెల్ప్‌లైన్ శిబిరం

**- ప్రజలకు విస్తృతంగా సేవలు**

పాల్వంచ, జూలై 12 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని 44వ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ ఆదేశాల మేరకు, బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్ కార్యక్రమానికి సంబంధించిన హెల్ప్‌లైన్ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్ ఫారాలు నింపుకోవాల్సిన ప్రజలు పెద్ద సంఖ్యలో 44వ డివిజన్‌లోని పెద్ద బాయి వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ శిబిరానికి తరలివచ్చి, బీజేపీ కార్యకర్తల సహకారంతో తమ సర్ దరఖాస్తు ఫారాలను సక్రమంగా నింపించుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ, సర్ ప్రక్రియను సులభతరం చేయడమే ఈ హెల్ప్‌లైన్ శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఇంకా




ఫారాలు నింపుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమము లో బీజేపీ పార్టీ నాయకులు బుడగం రవి కుమార్, చింతల చెర్వు శ్రీనివాస్, కొత్తపల్లి విజయ్, రాజా, శ్రీకాంత్, మాదవి, జ్యోష్ణ, దుర్గ , లాలు, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు

పాల్వంచ టౌన్, జూలై 12, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం నాలుగు డివిజన్ల ప్రభుత్వ ఉద్యోగుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లు ఉత్సాహంగా జరిగాయి. రాహుల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీల్లో దమ్మపేట, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం డివిజన్లకు చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. మ్యాచ్‌లు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగగా, ఆటగాళ్లు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులపై పనిఒత్తిడిని తగ్గించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర



పోషిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐకమత్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఫ్రెండ్లీ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించిన అధికారులు, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేత జట్టును అభినందించి, పాల్గొన్న అన్ని డివిజన్ల ఆటగాళ్లను సత్కరించారు.



**అవార్డుల విజేతలు:**

తొలి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్: డి. రవి (దమ్మపేట జట్టు, ఏటీడీవో)

రెండో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్: రాహుల్, ఐఏఎస్

మ్యాన్ ఆఫ్ ది సిరీస్: గోవర్ధన్

# సామాజిక సేవలో ఉపాధ్యాయులు విశ్రాంత జీవితం గడపాలి

- నటరాజ కుమారికి ఘనంగా సన్మానం
- పాల్గొన్న కొండబాల లింగాల వాసిరెడ్డి చైర్పర్సన్ ప్రముఖులు



**మధిర జూలై 12 ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి పదవి విరమణ పొందిన ప్రతి ఒక్కరు సామాజిక సేవ బాధ్యతల్లో పాల్గొని యువతను సన్మార్గంలో పెట్టాలని మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో పదవి విరమణ చేసిన హెచ్ఎం జవ్వాజి నటరాజకుమారి, అభినందన సభ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం తో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నటరాజకుమారి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ బావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ బాధ్యతలో అడుగుడిన తొలి రోజు నుండి పదవి విరమణ చేసేవరకు నటరాజకుమారి తన వృత్తి ధర్మానికి బాధ్యతలకు అంకుటిత కృషి చేశారని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా వేలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే లా ఆమే ప్రయాణం కొనసాగిందని అన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందినప్పటికీ నేటి యువతను సన్మార్గంలో నిలిపే బాధ్యతలలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలలో ఈ దంపతులు తమ బాధ్యతను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంది

- తెలంగాణ రాష్ట్ర దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య



**ఖమ్మం జూలై 12, ప్రభాతవార్త:** దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య అన్నారు. టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆత్మ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగులు ఇద్దరు పెండ్లి చేసుకుంటే కళ్యాణ్ లక్ష్మి రెండు లక్షలు, విద్యలో 5 శాతం, ఇంద్ర మహిళలపై పర్సెంట్ రిజర్వేషన్ కల్పించామని, తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం రెండువేల బండ్లు దివ్యాంగులకు ఇచ్చామని తెలిపారు. 34 జీవో ఉద్యోగులు ఎక్కడ ప్రమోషన్ వస్తే అక్కడే ఉండే విధంగా తీసుకొచ్చామని, 2010, 2015, 2020 పిఆర్సిని దసరా రోజున మొదటి బోర్డు మీటింగ్లో రిలీజ్ చేయటం జరిగింది అన్నారు, దివ్యాంగ మహిళకు ఇంద్రమమ్మ ఇల్లు శాంక్షన్ చేపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగాఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ .. దివ్యాంగులకు ఏ సమస్యఉన్నా ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రాలతో మాట్లాడి ప్రతి సమస్యకు పరిష్కారం చేస్తానని అన్నారు. ఉపాధి పథకాలు అన్ని పథకాలు చేకూర్చే లాగా నా వంతు ప్రయత్నం చేస్తానని మాట ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్త మురళి మాట్లాడుతూ అందరూ కలిసి వచ్చి మీ సమస్యలను కోసం పోరాడి రాష్ట్ర ఉపాధి పథకాలు అన్ని సాధించుకునేలాగా మీరు ముందడుగు వేయాలని వాటికి నా సహకారం ఉంటుందని తెలియజేశారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 1000 గజాలు లలో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేస్తానని తుమ్మల నాగేశ్వర రావు మాట ఇచ్చారని ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల బ్యాక్లాగ్ రిక్రూట్మెంట్ ఉద్యోగాలు త్వరలో పూర్తి చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సంస్థ చైర్మన్ నరసింహారావు , దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ రమేష్, గౌరవ అధ్యక్షులు కోటి, ప్రధాన కార్యదర్శి ఈడ బోయిన సురేష్, మధిర అధ్యక్షులు యూసఫ్, బోనకల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, ఎంపీ ఆర్ డి అధ్యక్షులు డోన్ వాన్ నాగరాజు, జిల్లా నాయకులు బండి వెంకటరమణ వడ్డెపూడి లక్ష్మయ్య షేక్ జానీ తెళ్ల ప్రవీణ్ కుమార్ , మురళి ఖమ్మం జిల్లా అన్ని దివ్యాంగుల సంఘాలు ఇతర దివంగ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయంలో గురుపత్ని...

- దాతలూ... ఒక్క రూపాయి అయినా సరే, ఓ నిండు జీవితాన్ని నిలబెట్టండి!
- బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ యశోదలో పోరాటం..
- వారానికి 2.20 లక్షల ఇంజెక్షన్..
- 18 వారాల పాటు చికిత్స
- చేతులెత్తి వేడుకుంటున్న హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కుటుంబం!



**ఖమ్మం వైద్య విభాగం, జూలై 12(ప్రభాతవార్త):** అక్షరాలు నేర్పి ఎందరో భవితను తీర్చిదిద్దే ఒక గురువు.. నేడు తన భార్య ప్రాణాలను కాపాడుకోవడానికి సమాజం వైపు దీనంగా చేతులెత్తి వేడుకుంటున్నారు. కాలం విసిరిన విధి వంచనకు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. తన అర్ధాంగిని బతికించుకోవడానికి ఆ ఉపాధ్యాయుడు పడుతున్న ఆరాటం, కన్నీటి వేడుకోలు ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గద్దపాటి శ్రీనివాస్ సతీమణి హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో మరణంతో పోరాడుతున్నారు.

### - కరిగిపోతున్న ఆశలు.. భారమవుతున్న వైద్యం

ఆమె ప్రాణాలు నిలవాలంటే అత్యంత ఖరీదైన వైద్యం అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ప్రతి వారం సుమారు రూ. 2,20,000/ (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) విలువైన ఇంజెక్షన్‌ను, వరుసగా 18 వారాల పాటు ఇవ్వాల్సి ఉందని వైద్యులు తెలిపారు. అంటే కేవలం ఇంజెక్షన్ల కోసమే దాదాపు 40 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. ఒక సాధారణ ప్రభుత్వ ఉపాధ్యాయుడైన శ్రీనివాస్, తన సతీమణి ప్రాణాలను దక్కించుకోవడానికి తన శాయశక్తులా ప్రయత్నించారు. ఉన్నదంతా ధారపోశారు. కానీ, ఊహించని విధంగా వచ్చిపడిన ఈ భారీ వైద్య ఖర్చులను భరించడం ఆయన శాతానికి మించిపోయింది. చికిత్స మధ్యలో ఆగిపోతే ఏమవుతుందోనన్న భయం ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది.

### - మీరు ఇచ్చే ప్రతి రూపాయి.. ఒక నిండు ప్రాణానికి సంజీవని!

"నా శాయశక్తులా ప్రయత్నించాను.. కానీ ఈ ఖర్చు నా శక్తికి మించింది. నా భార్యను కాపాడుకోవడానికి దాతల ఆర్థిక సాయమే శరణ్యం. ఈ క్లిష్ట సమయంలో మా కుటుంబానికి అండగా నిలిచి, చేతనైన మేరకు సహాయం అందించి నా భార్యకు పునర్జన్మ ప్రసాదించండి" అని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. మనుషుల మధ్య దూరం పెరిగినా, మానవత్వం ఇంకా చావలేదని నిరూపించాల్సిన సమయం ఇది. మీరు అందించే సహాయం చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదు.. మీ మంచి మనసుతో ఇచ్చే ప్రతి వంద రూపాయిలు కూడా ఆ కుటుంబానికి కొండంత అండగా మారుతాయి. ఒక నిండు జీవితాన్ని కాపాడటానికి, ఒక గురువు సంసారాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని శ్రీనివాస్ స్నేహితులు, సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**- సహాయం చేయదలచిన వారు క్రింది నెంబర్‌కు గూగుల్ పే లేదా ఫోన్ పే చేయగలరు :**

ఫోన్ పే గూగుల్ పే, యుపిఐ నెంబర్: 99516 60789

పేరు : గద్దపాటి శ్రీనివాస్

రాబోయే రోజుల్లో ఆ కుటుంబం మళ్లీ నవ్వుతూ కనిపించాలంటే అది మన చేతుల్లోనే ఉంది. దాతలు పెద్ద మనసుతో స్పందించి ఆదుకోవాలని ఆశిస్తున్నాం.




# కేజీ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణించవద్దు

- నిబంధనలు తిక్రమిస్తే చట్ట పరిధిలో చర్యలు
- మధిర రూరల్ సీఐ డి.మధు



**మధిర జూలై 12 ప్రభాతవార్త:** రైతులు పొలం పనులకు ఉపయోగించే ట్రాక్టర్లకు కేజీ వీల్స్ ఉపయోగించి రోడ్లపై తిప్పరాదని మధిర రూరల్ సిఐ డి.మధు కోరారు. ఆదివారం ఆయన మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వరి సాగు పనులు జరుగుతున్న నేపథ్యంలో రైతులు వరి పొలాల్లో దమ్ము పనులకు ఉపయోగించే ట్రాక్టర్లకు అమర్చే ....కేజీ వీల్స్ తో గ్రామీణ రహదారులు లేదా ప్రధాన రహదారులపై ప్రయాణించడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. దీనివల్ల ప్రభుత్వ ప్రజా ఆస్తికి నష్టం కలగడమే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశమూ ఉందన్నారు. అందువల్ల రైతులు ఒక పొలం నుంచి మరో పొలానికి లేదా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే సమయంలో కేజీ వీల్స్‌ను రహదారులపై నడపకుండా, వాటిని ఎత్తుకొని లేదా తగిన వాహనంలో తరలించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి కేజీ వీల్స్‌తో రహదారులపై ప్రయాణించి రహదారులను దెబ్బతీసే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతు సోదరులందరూ పోలీసు శాఖకు సహకరించి ప్రజా ఆస్తులను పరిరక్షి ంచాలని, రహదారులను సురక్షి తంగా ఉంచాలని సీఐ మధు కోరారు.

# వేంసూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**వేంసూర్, జూలై 12, ప్రభాతవార్త:** వేంసూరు మండలం కందుకూరు గ్రామం లో ఆదివారం రోజు తెలగారపు. మల్లయ్య మాస్టర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు విజయ్ బాబు, వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "చాకలి ఐలమ్మ విగ్రహం" ఆవిష్కరణ, బస్టాండ్ సెంటర్ ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా. రాగమయి దయానంద్. చాకలి ఐలమ్మ చరిత్ర, పోరాటం, వారు అందించిన స్ఫూర్తి గురించి ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, చాకలి ఐలమ్మ ముని మనవరాలు సంధ్య ఐలమ్మ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు, రజక సంఘం నాయకులు, కమిటీ, కందుకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నారావు, ఏఎంసి వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, సొసైటీ అధ్యక్షులు గొర్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు, బూరుగు రవి, విరివాడ భూషణం, అపర్ణ, సాయి, శ్రీను, కందుకూరు గ్రామం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ కమిటీ కందుకూరు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...



# కొత్తగూడెంలో జనసేనకు గడల శ్రీనివాసరావు బలం..

- 200 మంది యువత, మహిళలు, అభిమానులు పార్టీలో చేరిక
- "ప్రజాసేవ కోసమే జనసేనలోకి వచ్చా" : గడల శ్రీనివాసరావు
- భారీ బైక్ ర్యాలీ, పార్టీ కార్యాలయ ప్రారంభం...
- ఆత్మీయ సమావేశంతో సందడి

కొత్తగూడెం, జూలై 12 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జనసేన పార్టీ కార్యకలాపాలకు ఆదివారం కొత్త ఊపు లభించింది. మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు జనసేనలో చేరడంతో పాటు ఆయన సమక్షంలో సుమారు 200 మంది యువకులు, మహిళలు పార్టీ కండువా కప్పుకుని జనసేనలో చేరడం జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ, పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం, ఆత్మీయ సమావేశానికి జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పార్టీ బలాన్ని చాటారు. కార్యక్రమంలో భాగంగా తొలుత కొత్తగూడెంలోని జనసేన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వందలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి అమరవీరుల స్థూపం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది. దీంతో పట్టణంలో జనసేన శ్రేణులు సందడి చేశాయి. తర్వాత మంచుపల్లి మండలం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును పార్టీ నాయకులు ఘనంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో యువత, మహిళలు జనసేనలో చేరగా, నాయకులు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... "కొత్తగూడెం గడ్డపై పుట్టి పెరిగిన వ్యక్తిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే జనసేనలో చేరాను. అధికార పదవుల కోసం కాదు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయాల్లోకి వచ్చాను. పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిజాయితీగా పోరాడే నాయకుడు. ఆయన సిద్ధాంతాలు, పారదర్శక రాజకీయాలు నన్ను ఆకర్షించాయి. ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలనే లక్ష్యంతో జనసేన పనిచేస్తోంది. రానున్న రోజుల్లో తెలంగాణలో జనసేన బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుంది. కొత్తగూడెం నుంచి పార్టీని గ్రామ స్థాయి వరకు విస్తరించి ప్రజల మధ్య పనిచేస్తాం" అని అన్నారు. జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మాట్లాడుతూ... పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలంటే జనసేనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించిన పార్టీ జనసేన మాత్రమేనని, సామాజిక తెలంగాణ సాధనలో జనసేన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు శంకర్ గౌడ్, ఆర్.కె. సాగర్, రాము యాదవ్, టీ. శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మిర్యాల రామకృష్ణ, సినీనటుడు తనీష్, హసీనా, జయశ్రీ, నరేష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై సభను విజయవంతం చేశారు. గడల శ్రీనివాసరావు చేరికతో జిల్లాలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గిరజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి...

కొత్తగూడెం టౌన్, జూలై 12 ప్రభాతవార్త: ఏజెన్సీ చట్టాలను



పకడ్బందీగా అమలు చేసి, ఏజెన్సీలో ఘనులు, ఇసుక రీచులు, ఏజెన్సీ ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు స్థానిక గిరిజనులతోనే చేపట్టాలని బినామీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక సమత తీర్పు అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ డిమాండ్ చేసారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనతోనే భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి డాక్టర్.గడ్డం వివేక్ వెంకట్ స్వామి కి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ భూక్యా మంగిలాల్ నాయక్, మోహన్ నాయక్ సంతోష్ నాయక్, నవీన్ నాయక్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడికి పోటెత్తిన భక్తజనం

పాల్వంచ టౌన్, జూలై 12, ప్రభాతవార్త:



కేశవాపురం జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. పరిసర గ్రామాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించగా, భక్తులు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరల సమర్పణ, కనుములు తదితర మొక్కుబడులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు భక్తులకు ప్రత్యేక దర్శనానికి క్యూ లైన్లు, ఉచిత పులిహోర ప్రసాదం, తాగునీటి వసతి తదితర సౌకర్యాలను దేవస్థాన సిబ్బంది ఏర్పాటు చేశారు. జ్యేష్ఠ మాస త్రయోదశి సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ పి.వరలక్ష్మి, డీన్ ప్రొఫెసర్ ఎన్. రామనాథ్ కిషన్, బోర్డ్ ఆఫ్ ఛైర్పర్సన్ ఆర్.విజయలత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు. పూజల అనంతరం వేదపండితులు వారికి తీర్థప్రసాదాలు అందించి మహదాశీర్వచనం చేసి శేషవస్త్రాలు సమర్పించారు.

# డొమెస్టిక్ సిలిండర్లతో దందా..! ప్రజల జేబులకు చిల్లులు

- వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ సిలిండర్ల వినియోగం
- గ్యాస్ ధరల పెరుగుదలను సాకుగా చూపి అల్పాహారాల ధరలకు రెక్కలు
- తనిఖీలు లేక అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదన్న విమర్శలు
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



కొత్తగూడెం టౌన్, జూలై 12 ప్రభాతవార్త: పశ్చిమ ఆసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ ధరలు పెరగడం జిల్లాలోని కొన్ని హోటళ్లు, ఫుడ్ కోర్టులు, టిఫిన్ సెంటర్లు, రోడ్డు పక్కన ఉన్న ఆహార విక్రయ కేంద్రాలకు వరంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్యాస్ ధరల పెరుగుదలను సాకుగా చూపుతూ అల్పాహారం, భోజన పదార్థాల ధరలను భారీగా



పెంచి సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెంలో ప్రస్తుతం సాధారణ టిఫిన్ తినాలన్నా రూ.40 నుంచి రూ.80 వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ధరల పెరుగుదలకు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ఖర్చు కారణమని వ్యాపారులు చెబుతున్నప్పటికీ, కొన్ని చోట్ల గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లనే వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే నిబంధనల ఉల్లంఘన అవుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. స్థానికంగా తనిఖీలు నిర్వహించాల్సిన సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫుడ్ సేఫ్టీ, సివిల్ సప్లైస్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల నుంచి డొమెస్టిక్ సిలిండర్లు అక్రమంగా వాణిజ్య అవసరాలకు చేరుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే కొన్ని ఆహార కేంద్రాల్లో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, సంబంధిత శాఖలు స్పందించడం లేదని స్థానికులు అంటున్నారు. గ్యాస్ ధరల పెరుగుదల భారం చివరికి సామాన్యులపైనే పడుతోందని, అందువల్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగాన్ని అరికట్టి, ఆహార పదార్థాల ధరలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## హాస్టళ్లలో వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత

**- మణుగూరులో హాస్టళ్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:





రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి, హాస్టళ్లలో మెరుగైన వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని బీసీ గర్ల్స్, ఎస్టీ బాయ్స్ హాస్టళ్లలో మొత్తం రూ. 35 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. మండల కేంద్రంలోని బీసీ గర్ల్స్ హాస్టల్లో రూ. 15 లక్షలు, సమితి సింగారంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్లో రూ. 20 లక్షల వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీసీ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థినులతో కలిసి ఆయన టిఫిన్ చేశారు. మెనూ ప్రకారం రోజువారీగా నాణ్యమైన, పోషకాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వార్డెన్, అధికారులను సూచించారు. పినపాక నియోజకవర్గంలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించండి

**- రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతి పత్రం**

అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 12:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి ని మాల సంఘాల జేఏసీ నాయకులు చెట్టి సురేష్,మేకల భాస్కర్ లు కలిసి ఇటీవల కాలంలో పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్ అండ్ బి.జాతీయ రహదారుల అధికారులు తొలగించారని.రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరల అశ్వాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి కి పూర్తి వివరాలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన డాక్టర్ వివేక్ వెంకటస్వామి తప్పకుండా వివరాలు తెలుసుకొని అంబేద్కర్ విగ్రహం పునరుద్ధరణ పై చర్యలు తీసుకుంటానని సంబంధిత మాల సంఘాల జేఏసీ నాయకులకు ఇచ్చారని నాయకులు తెలిపారు.

## ప్రతి ఒక్కరు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం మణుగూరు లోని జరిగిన పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల, మణుగూరు టౌన్ కాంగ్రెస్ కమిటీల నూతన అధ్యక్షుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, సీనియర్లను కలుపుకొని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా బూత్ స్థాయి ఏజెంట్లు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని నూతన అధ్యక్షులు తెలిపారు.

## సమితి సింగారంలో డ్రైనేజీ పనులకు భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ డ్రైనేజీ నిర్మాణంతో వర్షపు నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మహిళా ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపరితల టెక్నీషియన్స్ పోస్టుల భర్తీపై హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



ఏరియాలోని ఉపరితల గనుల్లో ఖాళీగా ఉన్న టెక్నీషియన్స్ పోస్టులను కొండాపురం అండర్‌గ్రౌండ్ గని కార్మికులతో భర్తీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టి.బి.జి.కె.యస్) మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.ఆయన ఆదివారం విలేకరుల తో మాట్లాడుతూ యూనియన్ ప్రత్యేక కృషితోనే ఈ భర్తీ ప్రక్రియ సాధ్యమైందని, దీని ద్వారా 9 మంది ఎలక్ట్రీషియన్లు, 5 మంది ఫిట్టర్లకు ఉపరితల విభాగంలో పనిచేసే అవకాశం లభించిందని తెలిపారు. ఇదే తరుణంలో, దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా ఇంకా పెండింగ్‌లో ఉన్న హెచ్.ఈ.యం.యం కేటగిరీ ఖాళీలను కూడా యాజమాన్యం త్వరితగతిన భర్తీ చేసి, కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మిక సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న టి.బి.జి.కె.యస్ సంఘానికి కార్మికులు అండగా నిలవాలని కోరారు.

## కట్ట మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన రైతులు

అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 12:



కాకతీయుల కాలంనాటి చారిత్రాత్మక తుమ్మల చెరువు వద్ద గ్రామ రైతులు, ప్రజలు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ బలిదానాలు సమర్పించి గ్రామ శ్రేయస్సు, పంటల సమృద్ధి, చెరువులు నిండాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, రైతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వరుణదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తుమ్మల చెరువు జలకళతో కళకళలాడాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కాకతీయులు నిర్మించిన తుమ్మల చెరువు ఈ ప్రాంత వ్యవసాయానికి జీవనాడి అని, చెరువు నిండితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతి ఏడాది వర్షాకాలంలో కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

## వర్షాలు లేకుంటే ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

**- మణుగూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:

మణుగూరు డివిజన్ పరిధిలోని రైతులు జూలై 15 నుండి 30 వరకు తగినంత వర్షపాతం నమోదు కాకపోతే ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మణుగూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైతే రైతులు పాటించాల్సిన సూచనలు తెలిపారు. తగినంత నీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి నాట్లు, నేరుగా వరి విత్తడం నిలిపివేయాలన్నారు. వరి స్థానంలో తక్కువ నీరు, తక్కువ కాలపరిమితి కలిగిన కంది, పెసర, మినుము, జొన్న వంటి పంటలను సాగు చేయడానికి సిద్ధం కావాలన్నారు. నేలలో తగినంత తేమ లేనప్పుడు యూరియా వంటి నత్రజని ఎరువులను వేయకూడదని, పొలాల్లో కలుపు నివారణ, అంతర దుక్కి, మల్చింగ్ వంటి పద్ధతుల ద్వారా నేల తేమను కాపాడుకోవాలన్నారు.ఇప్పటికే విత్తిన పంటల్లో మొలకలు సరిగా రాకపోతే, వర్షం పడ్డాకే గ్యాప్ ఫిల్లింగ్ లేదా పునర్విత్తనం చేయాలన్నారు.ఫార్మ్ పాండ్లు, చెరువులు, బావుల్లోని నీటిని సంరక్షించుకుంటూ అత్యవసర సమయంలోనే వాడాలన్నారు. రైతులు ప్రతిరోజూ వాతావరణ సూచనలను గమనిస్తూ మండల స్థాయి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక కొరకు తమ సమీప ఏఈఓ, ఎంఏఓ లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సీడ్స్ ఫెర్టిలైజర్ నూతన మండల కమిటీ ఎన్నిక..

**- అధ్యక్ష కార్యదర్శులుగా నాగినేని రాఘవ, భూక్య లవ్ కుమార్**



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సీడ్స్ పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్ మండల నూతన కమిటీ ఎన్నిక చుక్కల బోడు రైతు వేదికలో నిర్వహించారు టేకులపల్లి నూతన కమిటీ అధ్యక్షుడి నాగినేని రాఘవ, కార్యదర్శి భూక్య లవ్ కుమార్, ఉపాధ్యక్షులు బొప్పల వెంకట సుబ్బారావు, కోశాధికారి గంగారపు శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... సభ్యులందరినీ కలుపుకొని నూతన కమిటీ సభ్యులందరినీ కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తామని సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నార్ల సోమ సుందర్, ఉపాధ్యక్షులు రామలింగయ్య, జిల్లా కోశాధికారి డి నాగేశ్వరావు, ఇల్లందు మండల అధ్యక్షులు పి నాగేశ్వరావు, ఎం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పెనుబల్లి, జూలై 12, ప్రభాతవార్త:**



సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఆదివారం మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాజెక్టులోనికి చేరడంతో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రైతాంగం పెద్ద ఎత్తున లంకాసాగర్ ప్రాజెక్టు వద్దకు చేరి కేసీఆర్ చిత్రపటానికి పూలాభిషేకం, పాలాభిషేకం, జలాభిషేకం చేసి కెసిఆర్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోదావరి జలాలను సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చి ఖమ్మం జిల్లాలోని బీడు భూములను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో నాడు కెసిఆర్ ద్వారా భూమి పూజ చేయబడి కేసీఆర్ ప్రభుత్వంలోనే నూటికి 80 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయడానికి మూడు సంవత్సరాలు పట్టినా నేటికీ అసంపూర్తిగానే మిగలడంతో అనేక ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఎట్టకేలకు సీతారామ ప్రాజెక్టు నీళ్ల చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో అడవి మల్లెల సర్పంచ్ మందడపు లీలావతి, కొంగల రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనకాల వెంకటరావు, మందడపు అశోక్ కుమార్, గోదా చెన్నారావు, షేక్ గౌస్, కారాయిగూడెం సహకార సంఘం అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, మాజీ కారాయిగూడెం సహకార సంఘం అధ్యక్షులు చింతనిప్పు శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతిరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, చెలికాని నీలాద్రి బాబు,ఎరమల శ్రీనివాసరెడ్డి, నరుకుళ్ళ రాధాకృష్ణ,శీలం వెంకటేశ్వరరావు, గాయం రాజు, యలమర్తి.శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణ, చీకటి మోహనరావు, నరుకుళ్ల సత్యనారాయణ, రేగుమడి.అప్పయ్య, నల్లమోతు.వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీను, వాంకుడోత్ మురళి, మెరుగు నరసింహారావు కండే కాంతారావు, బాణావతి బాబలా, మూడు గోపి, కండే.వెంకన్ , గడపర్తి రంగారావు, ఇమ్మడి వెంకటేశ్వరరావు, రొంటి రాము, మరకాల రాంబాబు, తడికమళ్ళ.జయరావు, బిఆర్ఎస్ నాయకులు పసుమర్తి వెంకటేశ్వరరావు, బందారుపల్లి నాగేశ్వరరావు, వేముల బాబురావు, తేజావత్. తావు నాయక్, కోట.ప్రభాకర్, మరకాల వెంకటేశ్వరరావు,మరకాల.చంటి, చింతనిప్పు రవికుమార్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసు రావుని కలిసిన జేఏసీ మెంబర్స్

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 12:**

ఖమ్మం జిల్లా నూతనంగా ఏర్పాటైన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు, మరియు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన ఏలూరు శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ స్థాయిలో పోరాడాలని కోరారు. సందర్భంగా వారు పాలు కీలక అంశాలను ప్రస్తావించారు రాష్ట్రంలో పనిచేస్తున్న వేలాది అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన ఏజెన్సీల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోకుండా అదే ఏజెన్సీలను కొనసాగింపు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగుల జీవితాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే ప్రసూతి సెలవులపై వెళ్లే మహిళ ఉద్యోగులకు జీతం లేకుండా సెలవులు మంజూరు చేయడమే కాకుండా, వారి స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే విధమైన పనులు చేస్తున్న ఉద్యోగులకు వివిధ శాఖల్లో, వివిధ ప్రాంతాల్లో భిన్నమైన వేతనాలు చెల్లిస్తున్నారని ఏజెన్సీలు తమ ఇష్టానుసారంగా జీవితాలు చెల్లింపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేయనున్న నూతన ఆరోగ్య పథకంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా చేర్చాలని, ముఖ్యంగా ఏజెన్సీ వ్యవస్థను పూర్తిగా తొలగించి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశా భావ వ్యక్తం చేశారు. ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఏలూరు శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోవనగిరి రవికిరణ్, రాష్ట్ర నాయకులకు కే చంద్రశేఖర రావు, ఖమ్మం జిల్లా జేఏసీ అధ్యక్షులు పేరాల నరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి వేల్పుల సుధాకర్, కోశాధికారి అర్వపల్లి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖ చెందిన సకినాల వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల ఉపేందర్ రావు, కందుల వెంకటేశ్వర్లు, సుమంత్, షంషేర్, బీసీ వెల్ఫేర్ నరేందర్ మెడికల్ కాలేజీ ఉద్యోగులు బుచ్చిబాబు, రాజు, గోపాలకృష్ణ, ఏడుకొండలు తదితర ఉద్యోగ శాఖల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జూలూరుపాడు పీహెచ్సీని అప్ గ్రేడ్ చేయాలి

**- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 12:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్గ్రేడ్ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ బృందం ఆదివారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు జిల్లాల విభజనకు పూర్వం 20 ఏళ్ల క్రితం ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసేందుకై అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఇందులో భాగంగానే ముప్పై పడకల ఆసుపత్రి నిర్వహణ కోసం లక్షల రూపాయల ఖర్చు పెట్టి అవసరమైన భవనాన్ని నిర్మించారని అన్నారు. కానీ ఆనాటి నుంచి కూడా జూలూరుపాడు, పీహెచ్సిని రెండు దశాబ్దాలు గడుస్తున్నా అప్గ్రేడ్ చేయకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంతేగాక తెలంగాణ రాష్ట్ర విభజనతో పాటు జిల్లాల విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో జూలూరుపాడు పీహెచ్సీ 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆలోచన చేశారని అన్నారు. కానీ పాలక ప్రభుత్వాల నిర్లక్ష్య కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులతో పాటు ఉన్నత స్థాయి అధికారులు ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేయడంతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య పరికరాలు వంటి అన్ని వసతులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రేపాకుల శ్రీనివాసరావు, యాసా నరేష్, చంద్రరావు, గార్లపాటి వెంకటి, బోడ అభిమిత్ర, రెడ్డిబోయిన గోవిందు, తాటి పద్మ, సీతారాములు, సామ్య, సరస్వతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ముఖ్యమంత్రిని కలిసిన తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ

**- ఆదివాసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి**

**ఇల్లందు అర్బన్, జూలై 12, ప్రభాతవార్త:**



తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలోని ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆదివాసుల రిజర్వేషన్ల దోపిడీ, ఏజెన్సీ ప్రాంతాల్లో వలసవాదుల ఆధిపత్యం, భూకబ్జాలు, ఆదివాసి హక్కుల ఉల్లంఘన వంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు తెలిపారు. పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని, జీవో నెం.3 పరిధిలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో వైద్య సదుపాయాల కొరత కారణంగా గర్భిణీ ఆదివాసి మహిళలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని వివరించి, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని, ఆదివాసుల భూములు గిరిజనేతరుల పేర్లపై నమోదవుతున్నాయని, రెవెన్యూ అధికారులు చట్టాలను సమర్థంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. వన్ ఆఫ్ సెవెంటీ (1/70) చట్టం అమలులో నిర్వీర్యమైందని, పీసా చట్టాన్ని అధికారులు గౌరవించడం లేదని పేర్కొన్నారు.

## సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆనందం

**కల్లూరు, జులై 12, ప్రభాతవార్త:**



కల్లూరు ఎన్ఎస్పి సర్కిల్ పరిధిలోని సత్తుపల్లి, కల్లూరు, మధిర డివిజన్ పరిధిలోని 50 వేల ఎకరాలు సత్తుపల్లి డివిజన్ పరిధిలోని 6000 ఎకరాలు లో గోదావరి జలాలు రావడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి .ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన నిరుత్సాహంలో ఉన్న రైతులకు సాగర్ జలాలు ఈ ప్రాంతానికి రావడం వలన రైతులు ఎంతో ఆనందంలో ఉన్నారు .దీని వలన ఇప్పటికే చెరువులు కుంటలు ఈ జలాలతో నింపుకుంటున్నారు. . కల్లూరు ఎన్ఎస్పి సర్కిల్ పరిధిలోని పది మండలాలకు ఈ నీరు ఎంతో ఉపయోగకారిగా ఉంటూ ఖరీఫ్ సీజన్ కు కష్టాలు లేకుండా ఈ నీరు అందుతాయని రైతులు ఎంతో ఆశతో ఉన్నారు. దీని వలన ఖరీఫ్ సీజన్ వడ్డెక్కుతామని రైతుల్లో చర్చలు కొనసాగుతున్నవి. సీతారామ ప్రాజెక్టు ఎగువ బాగాన వర్షాలు కురిస్తే గోదావరి జలాలు సాగర్ కు వస్తాయని వారి పేర్కొంటున్నారు .ఈ ఖరీఫ్ సీజన్లో వరి సాగుకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని రైతుల్లో ఆశలు చిగురుస్తున్నాయి. ప్రస్తుతం అడపాదడపాడపా వచ్చిన వర్షాలకు మరియు గోదావరి జలాలు వలన సాగర్ ద్వారా వచ్చిన వర్షాలకు ఇప్పటికే చెరువులు కుంటలు నిండి ఉన్నాయి. దీనివలన మరో నెల రోజులు పాటు నీటికి ఇబ్బంది ఉండదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రైతులు చెరువులు కుంటలు బోరు బావులు నేల బావులు కింద నాట్లు వేసేందుకు సిద్ధం కాగా మరి కొన్ని ప్రాంతాలలో నాట్లు ప్రారంభమయ్యాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు రావని ఒక ఆలోచనతో రైతులు ఉండగా ఈ సమయంలో సాగర్ జలాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలతో నీరు రావడంతో రైతులు ఆనందంలో ఉత్సాహంగా ఉల్లాసంగా వ్యవసాయాలను ప్రారంభించారు. ఏమైనాప్పటికీ ఈ ఖరీఫ్ సీజన్ ఈ జలాలు రావడం వలన సంతోషంలో రైతులు ఉన్నారు.

# ఆయిల్ ఫెడ్ చైర్మన్ రేసులో ఆలపాటి

### నాలుగు దశాబ్దాలుగా పామాయిల్ సాగుకు కృషిచేస్తున్న ఆలపాటి

### ప్రభుత్వ పరిశీలనలో ఆలపాటి పేరు..?

**దమ్మపేట, జూలై 12 ప్రభాతవార్త:**

త్వరలో ప్రభుత్వం రాష్ట్రస్థాయి చైర్మన్‌లను ప్రకటిస్తున్న నేపథ్యంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ రేసులో తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ రేసులో ముందు ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. స్వతహాగా ఆయిల్ ఫామ్ రైతు అయినా ఆలపాటి నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు విస్తీర్ణం కోసం విశేష సేవలు అందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఆయిల్ ఫామ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఢిల్లీలో పలుమార్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలసి సమస్యలు



పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తూ, తెలంగాణ ప్రాంత పామాయిల్ రైతులకు వెన్నుదన్నుగా ఉంటున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేటలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఆలపాటి కీలకంగా వ్యవహరించారు. పామాయిల్ రైతుల స్థితిగతులు, పామాయిల్ పంటలో మెలకువలు తెలుసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ఒక కమిటీని నియమించి మలేషియాలో సాగుపై అధ్యయనం చేసేందుకు ఆ కమిటీని ఏర్పాటు చేయగా మంత్రి తుమ్మల, ఇతర అధికారులతో కలిసి మలేషియా వెళ్లి పామాయిల్ పంటపై అధ్యయనం చేసి వాటి వివరాలను ఈ ప్రాంత పామాయిల్ రైతులకు వివరించి, పామాయిల్ రైతులకు అధిక లాభం వచ్చే విధంగా చర్యలు చేపట్టారు. గత ఐదు నెలల క్రితంభారత మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం కార్యక్రమంలో ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్నారు. పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండగా ఆ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలని సంకల్పంతో ఉన్న ప్రభుత్వం ఆలపాటి కి ఆయిల్ ఫెడ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తే లక్ష్యం నెరవేరే దిశగా చర్యలు చేపడతారని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# నాడు స్కైలాబ్,నేడు బుల్లెట్ ట్రైన్ మార్కింగ్

### ...ప్రజలలో భయాందోళన కలిగిస్తున్న బుల్లెట్ ట్రైన్ మార్కింగ్

### ...చేపల చెరువులను సైతం వదలని బుల్లెట్ ట్రైన్ మార్కింగ్

**మర్రిగూడ, జూలై 12, ప్రభాతవార్త:**

చేపల చెరువులను సైతం వదలని బుల్లెట్ ట్రైన్ మార్కింగ్‌తో ఆయా గ్రామాల ప్రజలు రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. అదిగో తోక ఇదిగో పులి అనే చందంబున "బుల్లెట్ ట్రైన్ మా ఊరి నుంచి వస్తుంది మీ ఊరు నుంచి వస్తుంది మా భూములు ఎక్కడికి వెళ్తాయో, మా ఊరు నాశనం అవుతుందో" అని ఆందోళన దేశం నుండి, రాష్ట్రాల నుండి జిల్లాలనుండి మండల వ్యాప్తంగా గ్రామాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన బుల్లెట్ ట్రైన్ రహదారి ఆనవాళ్లు ఒక చోట కాకుండా ఇష్టాను రాజ్యంగా సర్వే చేయడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కనీసం చెరువులను కూడా వదలకుండా ఇటీవల మార్కింగ్ చేయడంతో రైతులు వృత్తిపరంగా జీవనోపాధి కోల్పోతున్నాం అన్న వృత్తిదారులు సైతం ఆందోళన చెందుతున్నారు. ఇటీవల నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామం చిన్న చెరువు అలుగుపై బుల్లెట్ ట్రైన్ మార్కింగ్ సర్వే చేయడంతో ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ఇటీవల చిన్న చెరువు మరమ్మత్తుల కోసం ఇరిగేషన్ అధికారులు 26 లక్షల రూపాయల నిధులను కూడా మంజూరు





చేశారు. పనులు ఆగిపోతాయా...నిధులు దుర్వినియోగవుతాయా అన్న మీమాంసతో ప్రజలలో కలకలం రేపింది.

**నేటికీ 47 సంవత్సరాలు పూర్తయిన స్కైలాబ్ జీవిత కథాంతం:**

స్కైలాబ్ అనేది అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రయోగించిన మొట్టమొదటి అంతరిక్ష కేంద్రం 1973లో మే 14న అంతరిక్షంలోకి ముగ్గురు వ్యోమోగాములు 24 వారాలపాటు అంతరిక్షంలోని జీవితం గడిపారు. అదేవిధంగా అలాంటి ఆకారపు మార్కింగ్ రూపురేఖలతో గ్రామాలను, చెరువులను, రోడ్లను, సేద్యపు భూములను సైతం వదలకుండా అంతరిక్షంలోనే సర్వే చేస్తూ ఎవరికీ కనిపించకుండా అక్కడక్కడ మార్కింగ్ చేయడంతో రైతులు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అంటే అప్పుడప్పుడు ఇలాంటి స్కైలాబు ,బుల్లెట్ ట్రైన్ ఆకారపు గుర్తులతో ప్రజలను రైతులను భయభ్రాంతులను చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొత్తేమీకాదని తీవ్ర ఆందోళనతో చర్చించుకుంటున్నారు.

వాతావరణంలోకి ప్రవేశించిన స్కైలాబు విచ్ఛిన్నమై మహా సముద్రంలో 1979 జూలై 11వ తేదీన హిందూ మహాసముద్రంలో కూలిపోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రజ్ఞులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దీంతో ప్రపంచమంతా సర్వనాశనం అవుతుందేమన్నా భయాందోళనలో గురికావాల్సి వచ్చింది. అనగా ఇప్పటికీ 47 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్కైలాబు జ్ఞాపకాలను నేటితో నెమరు వేసుకుంటున్నారు. 1973 మే 14న ప్రయోగించిన స్కైలాబ్ పనులు1979 జులై 11న విచ్ఛిన్నమైంది. అంటే నేటితో 47 సంవత్సరాలు పూర్తి చేసుకుందని విషయాన్ని ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాసమైంది. అదేవిధంగా అలాంటి ఆకారపు మార్కింగ్ రూపురేఖలతో గ్రామాలను ,చెరువులను, రోడ్లను, సేద్యపు భూములను సైతం వదలకుండా అంతరిక్షంలోనే సర్వే చేస్తూ ఎవరికీ కనిపించకుండా అక్కడక్కడ మార్కింగ్ చేయడంతో రైతులు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అంటే అప్పుడప్పుడు ఇలాంటి స్కైలాబు, బుల్లెట్ ట్రైన్ ఆకారపు గుర్తులతో ప్రజలను రైతులను భయభ్రాంతులను చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొత్తేమీ కాదని తీవ్ర ఆందోళనతో చర్చించుకుంటున్నారు.

# ఓటర్ల ఎన్యూమరేషన్ గడువును పొడిగించాలి

**నాంపల్లి, జూలై 12, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ (సర్) ప్రక్రియను మరో నెల రోజులపాటు పొడిగించాలని జిల్లా అధికారులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాపితంగా ఎన్యూమరేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొని వున్నదని, ఇప్పటివరకుఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో గ్రామాలలో ప్రజలకు చేరలేదని బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం అంది తిరిగి సొంత గ్రామాలకు చేరుకొని ఎన్యూమరేషన్ ఫారంలు తీసుకోవడంలో కొంచెం జాప్యం జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గడువును ఆగస్టు 30 వరకు పెంచాలని వారు కోరారు. 30 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫారాలు చేరలేదని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, దీంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టంగా మారిందని తెలిపారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదని, ఫారాలు నింపే విషయంలో ప్రజలు అనేక అనుమానాలకు, అపోహలకు లోనవుతున్నారని, ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసే విషయంలో కొంత అవగాహన లోపం కనిపిస్తుందనే ఫిర్యాదులు వస్తున్నాని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు వివరాలు నమోదు చేసి బీఎల్‌వోలకు అందజేయడానికి మరింత సమయం అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ వెంటనే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి అపోహలను తొలగించి, సర్ ప్రక్రియను సరళతరం చేయాలని కోరారు. ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఎన్యూమరేషన్ గడువును మరో నెల రోజుల పాటు, అంటే ఆగస్టు 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, నేరళ్ళ రవి, కొమ్ము ముఖేష్, రాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.




## చురుగ్గా ఓటరు ఫారాల భర్తీ

**దమ్మపేట, జూలై 12 ప్రభాతవార్త:**



ప్రజాహితమే లక్ష్యంగా మండల కేంద్రం దమ్మపేటలో ఓటరు ఫారాల భర్తీకార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప మండల సేవాదళ్ సెక్రటరీ రామబ్రహ్మాచారి తెలిపారు. ఆదివారం సాయంత్రం మండల సేవాదళ్ ప్రతినిధులు, బిసినాయకులు కలిసి దమ్మపేటలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు ఫారాలను అందించి, వాటిని ఎలా పూర్తి చేయాలో అవగాహన కల్పిస్తూ స్వయంగా ఫారాలను భర్తీ చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ రామబ్రహ్మాచారి మాట్లాడుతూ: "సమాజంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, ప్రజల మేలు కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజాహితం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలి. అర్హత ఉండి, ఇంకా ఓటు హక్కు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎలఓలతో పాటు అయ్యప్ప మండల సేవాదళ్ సభ్యులు, స్థానిక బిసినాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి, దంత వైద్య శిబిరం



**అశ్వారావుపేట అర్బన్, జూలై 12 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో సిఎసఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ భాస్కర్, డాక్టర్ సుభాకర్, సందీప్, డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సురేఖలు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి, దంత వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి అత్యాధునిక పరికరాలతో పరీక్షలు చేసి, తగిన వైద్య సలహాలు అందించారు. అనంతరం అర్హులైన బాధితులకు ఉచితంగా కళ్లజోళ్లు, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎసఐ చర్చి పాస్టర్ ఎస్ సుధాకర్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసమే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఎసఐ సంఘ పెద్దలు బెంజిమెన్, రాజా, జాకప్, శ్యామ్, సుధాకర్, నన్ను, రమేష్, జి నెహ్రు, కోట శ్రీను తదితరులతో పాటు వైద్య సిబ్బంది, సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయం కారేపల్లి బస్టాప్ సెంటర్

## పోలీసు నియంత్రణ కరువు

### రహదారిపైనే వాహనాలు

కారేపల్లి, జూలై 12 ప్రభాతవార్త

రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రాకపోకలతో పాటు ట్రాఫిక్ సమస్య అధికం కావడంతో ప్రతి రోజు బస్టాప్ సెంటర్ వాహనాల రాకపోకలతో ప్రమాదాలకు నెలవులుగా మారాయి. ఇటీవల టు వీలర్ పైవస్తున్న వ్యక్తి బస్టాండ్ సెంటర్ వద్ద లారీ ఢీ కొనే ఘటన తృటిలో తప్పిపోయింది. పలువురు వాహనదారులు కూరగాయల దుకాణాలు ప్రధాన రహదారి కూడలిపై వాహనాలనునిలిపి ఉంచటం ప్రదానసమస్యగా మారింది. ప్రతి నిత్యం వందలాది వాహనాల రాకపోకలతోపాటు వివిధ కళాశాలలకు వచ్చే విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు వ్యాపారకూడలి కావడంతో విపరీతంగా జనసమూహంతో రద్దీగా ఉండే కారేపల్లి బస్ స్టాప సెంటర్ నేడు ఆర్ అండ్ బి రహదారి మార్గం ఆక్రమణలకు గురై ప్రమాదకరంగా మారింది. కారేపల్లి, ఇల్లందు వెళ్లే ప్రధాన రహదారి కూడలి మూలమలువు ప్రమాదాలకు నిలయంగా ఉంది. ఈ రహదారి టర్నింగ్లో ఇల్లందు వెళ్లే ఆటోలు రహదారిపైనేనిలుపుదల చేయడం ప్రధాన సమస్యగా మారింది. ఇకపోతే ఆర్ అండ్ బి రహదారి డ్రైనేజీకి ఇరువైపులా వ్యాపారవర్గాలు ఆక్రమించుకోవడంతో పాటు రహదారిపైనే వ్యాపార లావాదేవీలు కొనసాగించటంతో ట్రాపిక్ సమస్యతో పాటు ప్రజలకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. ఇదే కూడలికి రైల్వే స్టేషన్కు వెళ్లే రహదారి మార్గంలో చిరువ్యాపారులు రహదారిపైనే విక్రయాలు కొనసాగినూ ఉంటారు. ఈ రహదారి పక్కన బురదమయంగా మారి పాదచారులు సైతం నడవలేని పరిస్థితి నెలకొంది. ఇకపోతే ప్రతి నిత్యం వందలాది మంది విద్యార్థులు రైల్వే, బస్ల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ సెంటర్ వద్ద పోలీస్ నియంత్రణ లేదు, కనీసం వాహనదారులైన తమ వంతు బాధ్యతనుకూడా పట్టించుకోని దుస్తితి. నెలకొంది. ఇక పోలీసులు మొక్కుబడిగా సాయంత్రం వేళలో వాహనాలను తనిఖీ చేయడం, జరిమానాలు విధింటంతోనే పని అయిపోయిందని భావిస్తున్న ట్లుగా విమర్శలు వస్తున్నాయి. ఇంత దారుణంగా ఉన్నా ఆర్ అండ్ బి శాఖ మాత్రం మొద్దు నిద్ర వహిస్తూ తమకు ఏదీ పట్టనట్లు వ్యవహరించటంగమనార్హం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆలోచిస్తే పోతుందని నిరక్ష ్యంగా వ్యవహరించే ఆర్ అండ్ బి శాఖ తీరుపట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇరువైపులా రహదారి మార్గంపై ఆక్రమణలు చేపట్టి ఏర్పాటుచేసిన దుకాణాలు తొలగిస్తేనే ఈ పరిస్తితి నుండి బయటపడవచ్చు. ఇక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రతినిత్యం వందలాది మంది విద్యార్థులునడిచి వెళ్లే ఈ మార్గంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి ఉంటుంది. ఇటీవల ఆర్ అండ్ బి అధికారులు రహదారులకిరుపైపులా ఆక్రమణలకు గురైన బడ్డీ దుకాణాలు తొలగిస్తామని మార్కింగ్ పెట్టారు. కానీ ఆచరణలో మాత్రం జరగలేదు. దీంతో ఆర్ అండ్ బి శాఖ వ్యవహార శైలి వలు అనుమానాలకు తావిచ్చినట్లయింది. ట్రాపిక్ రద్దీని నియంత్రించే క్రమంలో స్థానిక పోలీసు అధికారులు జోక ్య చేసుకుని బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ వద్ద ఉదయం, సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.








# వైకుంఠధామాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చిన పాలకవర్గం

కారేపల్లి జూలై 12 ప్రభాతవార్త

సింగరేణి మండలం గ్రామపంచాయతీలో సంవత్సరాల క్రితం వైకుంఠధామాన్ని నిర్మించారు కానీ రహదారి సౌకర్యం లేకపోవడంతో



ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేదు. అయితే ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన భూక్య రంజిత్ కుమార్ పాలకవర్గం రహదారి మార్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వైకుంఠ దామం పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉన్న స్మశాన వాటికను ముళ్ల పొదలు తొలగించి మట్టి తోలించి స్మశాన వాటికకు రహదారి మార్గం ఏర్పాటు చేశారు. ఆ యొక్క స్మశాన వాటికలో ఆదివారం మృతి చెందిన గడిపర్తి సత్యమయ్య గ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటికను ఉపయోగం లోకి తెచ్చినందుకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఖాళీలన్నీ వెంటనే భర్తీ చేయాలి

**జూలై 15న హైదరాబాద్‌లో జరిగే నిరుద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

వైరా టౌన్ జులై 12 (ప్రభాతవార్త)

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరాలో సీపీఎం డివిజన్ కార్యాలయం బోడేపూడి భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నత విద్య పూర్తి చేసినప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ఖాళీ పోస్టుల భర్తీలో ప్రభుత్వం తీవ్ర నిరక్ష ్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న అన్ని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 15న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే నిరుద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా, వైరా డివిజన్‌కు చెందిన నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. మహాధర్నా పోస్టర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్, మాగంటి తిరుమలరావు, బాజోజి రమణ, షేక్ మాజీద్, చిత్తరు నాగరాజు, ద్రోణాదుల నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, బాణాల వెంకట్రావమ్మ, శరబంది తదితరులు పాల్గొన్నారు.



# యు సి సి ఆర్ ఐ (ఎం ఎల్ ) ఆధ్వర్యంలో సంస్మరణ సభ

**అమరులకు నివాళులు**

**ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు**

**గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య**

కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లెనినిస్టు) యు సి సి ఆర్ ఐ (ఎం ఎల్ ) పార్టీ ఆధ్వర్యంలో భారత విప్లవ పంథా నిర్మాతలు అమరులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి చూపిన విప్లవ పంథాను తుదిశ్వాస వరకు అకుంఠిత దీక్షతో అమలు జరిపిన శిష్టా విజయ్ శర్మ, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య "సంస్మరణ సభ"ను నిర్వహించారు. గ్రామపుర వీధుల్లో ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహించి నినాదాలు చేసుకుంటూ సభాస్థలికి చేరుకొని అనంతరం గ్రామీణ పేదల సంఘం గ్రామ కమిటి అధ్యక్షులు ఇమ్మడి గోపాలకృష్ణ అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఈ సభ లో గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య పాల్గొని మాట్లాడుతూ దేవులపల్లి వెంకటేశ్వరరావు, బండమీది చందుపట్ల గ్రామంలో జన్మించి విద్యార్థి దశనుండే అభ్యుదయభావాలు ఆకట్టికమ్యూనిస్టు పార్టీ ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి వందేమాతరం ఉద్యమంలో పాల్గొని విప్లవానికి నాంది పలికి, నాటి తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, దేశముఖ్ గుండాల వెట్టి చాకిరి గురవుతున్న సామాన్య ప్రజలను సంఘటిత పరచి "తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం"స్వయంగా నిర్వహించి పది లక్షల ఎకరాల భూములను పంచుకొని, మూడువేల గ్రామాలలో ఎర్రజెండాను ఎగురవేశారని, ఈనాడు భారతదేశంలో ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి.. సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు ముందుకు కొనసాగుతాయని తెలిపారు. భారత విప్లవోద్యమ నిర్మాతలు డి.వి,టి.ఎన్ లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నామని ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలి అని అన్నారు. భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మార్క్సిస్ట్ లెనినిస్ట్) యు.సి.సి.ఆర్.ఐ(ఎం ఎల్) పార్టీ నాయకులు పోలెబో యిన ముత్తయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని భారత పాలకవర్గాలు 80 సంవత్సరాలు స్వాతంత్రం పూర్తికావస్తున్న ఒక సామాన్యుడికి ఇళ్ల స్థలం ఇవ్వలేని ఈ పాలనలో ప్రజా సమస్యలపై పోరాడుతున్నామన్నారు. డి వి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడమే మా ముందున్నది పోరాటమని, కార్యకర్తల ఐక్యతతో విప్లవోద్యమంగా ప్రజలను ముందుకు కదిలించడమే భారత విప్లవ రథసారథులు డి వి, టి.యన్ అసలైన నివాళి అన్నారు. విజయ్ శర్మ తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓ పీడీర్ )రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల లక్ష ్మణా చారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తి రామచంద్రయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తీ లెనిన్, నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ"సంస్మరణ సభ"లో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.








# సత్తుపల్లి నియోజకవర్గానికి చేరిన గోదావరి జలాలు...

**- గ్రామాల్లో గోదావరి జలాలకు కుంకుమ పూజలు చేస్తున్న రైతన్నలు...**

**- ఫలించిన మంత్రి తుమ్మల కృషి**

**- నెరవేరిన రైతన్నల కోరిక...**

**- గోదారి జలాలు చూసి పరవశిస్తున్న పల్లె ప్రజలు....**





**సత్తుపల్లి జూలై 12 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సీజనకు గోదావరి జలాలు రైతాంగానికి అందిస్తానని గతంలో జరిగిన సమావేశాల్లో అన్న మాటలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నేడు సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు రావడంతో మాట నిలబెట్టుకున్నట్టు అయింది. కృషి వుంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులవుతారు అనే నానుడి దీటుగా, అపర భగీరథుడు, కృషివలుడు సామాన్య రైతుగా వ్యవసాయ రంగంలో ఆరితేరిన వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల కు మారుపేరుగా, ఎక్కడ గోదావరి ఎక్కడ ఏం సూరు ఎన్నో ఎత్తు పల్లాలు దాటి గోదారమ్మ జలాలు పరవళ్ళు తొక్కుకుంటా ఆదివారం ఏంసూరు మండలానికి చేరడంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతన్నల కోరిక మంత్రి తుమ్మల కృషితో నెరవేరినట్లుఅయింది. నియోజకవర్గంలోని కల్లూరు, పెనుబల్లి, ఏం సూరు, మండలాల్లోకిగోదారమ్మ జలాలు పల్లెల్లోకి నాగార్జునసాగర్ కెనాల్ నుంచి పరవళ్ళు తొక్కుతూ జాలు వారుకుంటూ వస్తున్న గోదారమ్మ ఆ ప్రవాహాన్ని పల్లెల్లో ఉన్న రైతన్నలు చూస్తూ ఆనందోత్స వాలతో కేరింతలు కొట్టుకుంటూ పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేస్తూ అపర భగీరథుడు తుమ్మల కు జేజేలు పలుకుతూ, జిందాబాద్ , జిందాబాద్, అంటూ నినాదాలతో పల్లెల్లోమారుమోగుతుంది. వర్షాకాలం ప్రారంభమైన వాన లు పడకపోవడంతో ఖరీఫ్ సీజన్ పై రైతులు ఆందోళన గా ఉండటంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుంచి చరవాణి ద్వారా అధికారులను అప్రమత్తం చేసి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాజీవ్ కెనాల్ లింకు ద్వారా గోదావరి జలాలను ఈ ప్రాంతానికి తరలించి రైతాంగాన్ని ఆదుకోవడంతో రైతులు ఆనందోత్స వాలు వ్యక్తం చేస్తున్నారు. 28 చెరువులకు గోదావరి జలాలు.... రాజీవ్ కెనాల్ లింకు ద్వారా వైరా రిజర్వాయర్కు గోదావరి జలాలను రప్పించి అక్కడ నుండే కల్లూరు లోని పెద్ద చెరువు, కప్పలబంధం చెరువు, సంగారెడ్డి చెరువు, లతోపాటు పలు చెరువులకు అక్కడినుంచి పెనుబల్లి మండలంలోని అతిపెద్ద ప్రాజెక్టుగా ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టుకుసాగర్ కెనాల్ ద్వారా నీరు చేరుకుంది. ఈ మండలంలో గోదావరి జలాలు 16 చెరువులకు నింపేందుకు నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. అదేవిధంగా ఇక్కడ నుంచి ఎడారి ప్రాంతంగా పేరున్న ఏంసూరు మండలానికి గోదారి జలాలను నాగార్జునసాగర్ కెనాల్ నుంచితరలించేందుకు మంత్రి తుమ్మలనాగేశ్వరరావు హైదరాబాదు నుంచి శరవాణి ద్వారా నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించడంతో ఈ మండలంలోని వైయస్ బంజర ద్వారా గోదావరి నీరు కుంచపర్తి రెగ్యులేటర్ కు వరకు చేరుకున్నాయి. ఈ మండలంలో పది చెరువులకు గోదావరి జలాలను నింపునున్నట్లు ఇరిగేషన్ శాఖ కల్లూరు ఈ ఈ సురేష్ బాబు, ఎంసూరు డి ఈ ఈ మరియన్న లు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ వర్షాలు కురవక నీటి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకత చొరవ తీసుకొని గోదావరి జలాలను సత్తుపల్లి నియోజకవర్గానికి రప్పించినందుకుగాను కల్లూరు మండలంలోని బోడి మల్యాల, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, లింగాల, చెన్నూరు, కపుల బంధం, తదితర గ్రామాలు, పెనుబల్లి మండలం లంక సాగర్, సూరయ్య బంజర, కొంద్రుపాడు, తదితర గ్రామాలు, ఏంసూరు మండలం ఎర్రసాని బంజర, కుంచపర్తి, తదితర గ్రామాలకు చెందిన రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పి.వి.ఎన్.ఆర్. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి...

**- ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు...**

**సత్తుపల్లి జూలై 12 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్.ఆర్. కాలనీలోని క్వార్టర్స్ లో నెలకొన్న సమస్యలనువెంటనేపరిష్కరించాలని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్థానిక జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ, క్వార్టర్స్ లో ట్యాపుల లీకేజీలు, సింక్‌లు, వాష్ బేసిన్‌ల లీకేజీ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి నివాసితులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పి.వి.ఎన్.ఆర్. కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ వైరింగ్ పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నందున వాటిని తక్షణమే పూర్తి చేసి, కార్మికుల వినియోగానికిఅందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే కాలనీలో పార్క్, ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్ తదితరమౌలికసదుపాయాలను కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రాక్ బాబు, ఫిట్ సెక్రటరీలు సీతారామరాజు, అశోక్, రత్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలి**

**- సత్తుపల్లి ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు**

**వేంసూర్, జులై 12, ప్రభాతవార్త:**



ఏఐటీయూసీ వేంసూరు మండలం మధ్యాహ్న భోజన కార్మికుల నాయకురాలు షేక్. రంజాన్ బి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని, అల్పాహారానికి సంబంధించిన విధివిధానాలు ప్రకటించాలని, గ్యాస్ తో సహా వంట పథకానికి సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని, వేంసూర్ మండలం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు షేక్. రంజాన్ బి డిమాండ్ చేశారు. ఆదివారం రోజు మధ్యాహ్న భోజన కార్మికులు కలిసి సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా. రాగమయి ని కలిసి వినతి పత్రం అందించారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, గ్యాస్, కోడిగుడ్డు, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వంట కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, వంట కార్మికులను రాజకీయపరమైన ఇతర కారణాలతో విధుల నుండి తొలగించరాదని, ప్రతి విద్యార్థికి 25 రూపాయలు చెల్లించాలని, తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా. రాగమయి దయానంద్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ అధ్యక్షులు పిల్లి. బుచ్చాలు, ఉపాధ్యక్షురాలు కర్రి రాజమ్మ, సత్యవతి, సూరమ్మ, శివ, అప్పారావు, మేరీ, సీత, వాణి, నాగమణి, మల్లమ్మ, పుల్లమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు..

## ప్రీ ప్రైమరీ స్కూల్లో ఆటపాటలతో పిల్లలకు చదువు నేర్పాలి..

**- టీచర్లకు, ఆయాలకు, పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చిన ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి జూలై 12 ప్రభాతవార్త :**



నిరుద్యోగ యువత యువకులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పించిన ప్రీ ప్రైమరీ పోస్టు ఉపాధ్యాయులకు, ఆయాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదివారం నియామక ఉత్తర్వులను అందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి, ఏం సూరి, పెనువెల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో 28 ప్రీ ప్రైమరీ స్కూళ్లలో, 28 మంది ఇన్స్ట్రక్టర్లు 28 మంది ఆయా లా పోస్టులకు ఎంపికైన వారికి ఆర్డర్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలతోపాటు చదువు నేర్పాలని, వారి ఆరోగ్య భద్రత, ఆహార వేషంలో జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగా నియామకమైన టీచర్లకు ఆయాలకు సూచించారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానందు నిరుద్యోగ యువతి, యువకులు తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టదాయానంద్ విజయకుమార్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, మహమ్మద్ రెహానా కమల పాషా, బొంతు సుమలత వేణు, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, కాంగ్రెస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదెచెన్నారావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమలపాష, పింగళి సామ్యూల్, అధికారులు ఆనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.



## సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన

**కల్లూరు, జులై 12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పేరువంచ గ్రామం లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీస్సులతో సర్పంచ్ కీసర నిర్మల మెహన్ రెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పప్పుల లక్షి మ్రనారాయణ నేత్రుత్వం లో అంబేద్కర్ నగర్ లో రూ. 10 లక్షల ఈ జి ఎస్ సీసీ రోడ్స్ పోయటం జరిగింది. ఈ కార్యక్రమం యువ నాయకులు పరిమి భరత్, వార్డ్ మెంబెర్ బడుగు వెంకటేశ్వర రావు, సెక్రటరీ రాజు, మంచాల మాధవరావు, రాయల నాగేంద్రం, కోట ఉపేంద్ర, ఉబ్బన సుధాకర్, ఉబ్బన అశోక్, కొండపల్లి వంశీ, జె. గోపాలరావు, ఉబ్బన సన్నీ, మట్టెల అనిల్, జోనబోయిన గోపాలకృష్ణ, అంకిరెడ్డి మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మాతకు మహా నదీహారతి

**జైశ్రీరామ్ జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన గౌతమి నదీతీరం**

**నిజ జ్యేష్ఠ బహుళ త్రయోదశి సందర్భంగా 108 ప్రమిదలతో ఆధ్యాత్మిక వెలుగుల వేడుక**

**లోకకళ్యాణం, ప్రజల ఆయురారోగ్య-ఐశ్వర్యాల కోసం ప్రత్యేక పూజలు**

**సీతారాముల ఆశీస్సులతో గోదావరి తల్లికి 21 హారతులు.. భక్తుల జై శ్రీరామ నామస్మరణ**

**దేశ విదేశాల భక్తుల పాల్గొనికతో భద్రాచలం గోదావరి తీరం భక్తిరసమయం**



భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త

పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో నిజ జ్యేష్ఠ మాసం బహుళ త్రయోదశి సందర్భంగా గోదావరి మాతకు నిర్వహించిన నదీహారతి కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రానికి ఆనుకుని ఉన్న గోదావరి కరకట్టలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వేద మంత్రాల నడుమ, భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పురోహితులు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ, భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి అనుగ్రహంతో గోదావరి మాతకు నిర్వహించే నదీ హారతి లోకకళ్యాణానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. అధిక మాసంలో నిర్వహించే ఈ పూజల వల్ల ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు చేకూరుతాయని పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ఈ నదీహారతిలో పాల్గొని పునీతులవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం 108 ప్రమిదలతో దీపోత్సవం వైభవంగా జరిపారు. గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన, శ్రీరామ అష్టోత్తర పారాయణం నిర్వహించగా, భక్తులు "ఓం శ్రీరామాయ నమః" అంటూ 108 సార్లు నామస్మరణ చేశారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు, గోదావరి మాతకు 21 సార్లు మహాహారతి సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. శాంతి మంత్ర పఠనంతో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన పెచ్చేటి రాములు దంపతులు, భద్రాచలానికి చెందిన కృష్ణశర్మ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలను భక్తులకు పంపిణీ చేశారు. నదీహారతికి అవసరమైన పూజా సామగ్రిని భద్రాచలంలోని శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు పవన్ కుమార్ శర్మ, సత్యప్రసాద్ శర్మ, కాదంబరి కృష్ణశర్మ, రామాచార్యులు, తేజశర్మ, శివ, పీవీఎస్ఎన్ రెడ్డి, రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భద్రాద్రి కా మహారాజు ప్రతి నిధులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందారు. భక్తుల జై శ్రీరామ నామస్మరణతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

# రైతుల కోసం మా రక్తం చిందించటానికైనా సిద్ధం

**సాగునీళ్లు ఇవ్వటానికి ముఖ్యమంత్రికి మా రక్తం అడ్డమైతే ఇవ్వటానికి రెడీ**

**రాష్ట్రంలో పరిపాలన 'చెత్త సినిమా'లా ఉంది**

**రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకో రేవంత్‌రెడ్డి**

**ప్రభుత్వం పై మాజీ మంత్రి పువ్వాడ ధ్వజం..**

**కాళేశ్వరం నీళ్లిస్తే కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందనే కుయుక్తులు**



అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 12

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పరిపాలన ఒక చెత్త సినిమాను తలపిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వాపురంలోని నూతన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కారుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ లో రైతుల సమస్యలకు పరిష్కారం ఏంటని అడిగితే ప్రతిపక్ష నాయకుల రక్తం పారిస్తామనడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్తపిపాసి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. రైతులకు నీళ్లివ్వడానికి మా రక్తమే అడ్డమైతే ఆ రక్తాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామని, పాపం పండిన నాడు హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది అని హెచ్చరించారు. ఎందరో ముఖ్యమంత్రులను చూశామని, కానీ ఇంతటి నోటిదూల ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసైనా సోయి తెచ్చుకోవాలని, మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసినా సీఎం రేవంత్ రెడ్డికి సోయి లేకపోవడం విచారకరమన్నారు. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీరు ప్రవహిస్తోందని, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చని గుర్తుచేశారు. మరో 100 రోజుల పాటు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుందని, రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మేము మంత్రిగా ఉన్నప్పుడు ఇదే మేడిగడ్డ నుండి భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్ల ప్రవాహం ప్రవహించిందని అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం ఇప్పుడు లక్ష క్యూసెక్కుల ప్రవాహం కూడా లేకపోయినా మునిగిపోతుందని ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నాంన్నారు. కాళేశ్వరం నీళ్లు వస్తే ఎక్కడ కేసీఆర్ గొప్పతనం ఒప్పుకోవాల్సి వస్తుందో అని అనేక అబద్ధాలు చెప్పి రైతులకు సాగునీళ్లు ఇవ్వకుండా దాన్ని పండబెడుతున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల పట్ల జాబ్ క్యాలెండర్ మోసపూరితంగా మారిందని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ అందక విద్యార్థుల జీవితాలు దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్‌కు డిస్కమ్‌ల లింక్ పెట్టి దానిని ఎత్తివేయడానికి కుయుక్తులు పన్నుతు న్నారని, తెలంగాణ రాకముందు కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలను, బీఆర్ఎస్ హయాంలో అద్భుత విద్యుత్ సరఫరాను ప్రజలు గమనించారని గుర్తుచేశారు.

బీఆర్ఎస్ హయాంలో పినపాక నియోజకవర్గంలో బీట ీపీఎస్ ఫ్యాక్టరీ, మున్సిపల్ అభివృద్ధి, కలెక్టరేట్ల అభివృద్ధిని వేగవంతం చేశామని పువ్వాడ తెలిపారు. కానీ తాము దిగిపోయేటప్పుడు సీతా రామ ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 30 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అక్కడే ఉన్నాయని, పాలమూరు ప్రాజెక్టు పరిస్థితి కూడా దారుణంగా తయారైందని ఎద్దేవా చేశారు. ఇక్కడి నీళ్లను ఇతర ప్రాంతాలకు తీసుకు పోవడానికి చూపిస్తున్న ఉత్సాహం స్థానిక చెరువులు నింపడానికి మంత్రులు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ చేసే విమర్శలకు బీఆర్ఎస్ పార్టీ భయపడి బిఆర్ఎస్ పార్టీ చేతులు ముడుచుకు కూర్చోదని, మరింత ఘాటుగా స్పందిస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన ప్రజా సమస్యల కోసం పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## గిరిజన దర్బార్‌కు ఐటీడీఏ సిద్ధం

భద్రాచలం, ప్రభాతవార్త



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆయన సూచించారు. సంబంధిత శాఖల యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజనులకు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.

## కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

కొత్తగూడెం, జూలై 12 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు, సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా ఆదివారం నాడు మెడికోవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైద్రాబాద్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు. ఈ సందర్భంగా సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులో హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

## నందనవనం పార్క్ ఆరోగ్యానికి వరం

**కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ, జూలై 12 ప్రభాతవార్త

పాల్వంచ మండలంలోని సోములగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న అటవీ శాఖ అర్బన్ పార్క్ "నందనవనం" ఆరోగ్యాన్ని పెంపొందించే ఉత్తమ వేదిక అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచ చింతలచెర్వు కట్టకు చెందిన వాకర్స్ క్లబ్ సభ్యులు నందనవనం పార్క్‌లో సుమారు 6 కిలోమీటర్లు నడిచి, అక్కడ ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలతో వ్యాయామం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... సంపూర్ణ ఆరోగ్యానికి నిత్య వ్యాయామం, నడక ఎంతో అవసరమని తెలిపారు. నందనవనం పార్క్‌లోని పచ్చదనం, దట్టమైన వృక్షాలు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, కె. మహీధర్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, బొందిల వెంకటనారాయణ, తోట శ్రీను, వంగా రామమోహనరావు, పుప్పాల శ్రీను, మహిళా సభ్యులు తదితర వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.